RNI No: TELTEL/2022/83073

# వేద న్యూస్

వరంగల్ | మంగళవారం | పేజీలు 8 | లింగబత్తిని కృష్ణ సీఎండీ & ఎడిటర్ 9701923260 | దినపత్రిక

సంపుటి: 4 సంచిక:92 | మార్చి 24, 2026 | వెల: రూ.3-00



విద్యుత్ శాఖ సిబ్బంది కుటుంబాలకు

## రూ. కోటి చెక్కులు

- విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం తోడ్పాటు
- భరోసాకు బీమా పథకాల విస్తరణ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఉద్యోగుల్లో మనోధైర్యం పెంచే చర్యలపై దృష్టి

2లో

# మంత్రి ఇలాకాలో ఇసుకాసురులు!

## పారదర్శక పాలనపై మాఫియా పంజా



### డీడీలున్నా తప్పని తిప్పలు

- మామూళ్లు ఇస్తే తప్ప రీచులలో కదలని లారీలు
- లోడింగ్ కావాలంటే రూ. 1700 నుంచి రూ. 3700 ఇవ్వాల్సిందే
- బ్రాహ్మణపల్లి ఇసుక రీచులో రోజుకు లక్షల రూపాయల వసూళ్ల పర్వం
- ప్రశ్నిస్తే మంత్రి మనుషులం అంటూ బెదిరింపులు
- ఇంత జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- కలెక్టర్ ఆదేశాలూ లెక్క చేయని వైనం
- మాఫియా ఆగడాలు అరికట్టాలని లారీ డ్రైవర్ల వేడుకోలు

2లో

**వేద న్యూస్, ఫోకస్ టీమ్**

ఒకవైపు అసెంబ్లీ వేదికగా విలువలతో కూడిన రాజకీయం, అవినీతి రహిత పాలన గురించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గంభీరంగా ప్రసంగిస్తుంటే.. మరోవైపు ఆయన సొంత నియోజక వర్గంలో మాత్రం కొందరు అక్రమార్కులు మంత్రి పేరును అడ్డం పెట్టుకుని బరితెగిస్తున్నారు. పారదర్శకతకు నిలువుటద్దంలా నిలిచే మంత్రి ప్రతిష్టకు మాయని మచ్చ తెచ్చేలా మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఇసుక రీచ్‌లో అక్రమ వసూళ్ల పర్వం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్ ద్వారా డీడీలు తీసినా, లోడింగ్ పాయింట్ వద్ద కాంట్రాక్టర్ల మనుషులకు అదనంగా వేల రూపాయలు మామూళ్లు సమర్పించుకుంటేనే లారీ కదిలే పరిస్థితి నెలకొంది. అధికారిక యంత్రాంగం కళ్లముందే ఇంతటి బహిరంగ దోపిడీ జరుగుతున్నా, అధికారులు మౌనం వహించడం వెనుక ఉన్న మతలబు ఏంటనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## సిరిసిల్ల కోర్టుకు బాంబు బెదిరింపు

2లో

### ఈ-మెయిల్ ద్వారా హెచ్చరిక

- రంగంలోకి బాంబు స్క్వాడ్
- కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు



ఐటీ ఉద్యోగులు..

## యువతే లక్ష్యం

### క్యూనెట్ మల్టీ లెవల్ మార్కెటింగ్ భారీ మోసం

- హైదరాబాద్ పోలీసుల ప్రత్యేక దళం ఆపరేషన్
- మూడు రాష్ట్రాల్లో 32 మంది అరెస్టు
- నెట్‌వర్క్ గుట్టు బహిర్గతం

2లో

యుద్ధం జరుగుతోంది..

## వాటర్ బాటిల్స్ ఇవ్వలేం..!




### 'ఎక్స్'లో ప్రశ్నించిన ప్రయాణికుడికి ఆర్టీసీ సమాధానం


2లో

- ప్రత్యామ్నాయాలు అన్వేషించరు.. టిక్కెట్ ధరలూ తగ్గించరు
- ఏసీ, సూపర్ లగ్జరీ ప్యాసింజర్లకు తప్పని తిప్పలు
- రోడ్డు రవాణా సంస్థ అధికారుల తీరుపై ప్రయాణికుల తీవ్ర అసంతృప్తి

# ఈవోపై విచారణకు రెడీ

- కల్యాణ టికెట్లలో అక్రమాలను సీరియస్‌గా తీసుకున్న అధికారులు
- అన్ని రికార్డులు వెంటనే సమర్పించండి.. డీసీ ఆదేశాలు
- రూ.6.5 లక్షల నగదు మాయం కేసు వెలుగులోకి..
- రికార్డుల మాయం, తప్పుడు తీర్మానాలపై అనుమానాలు





**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి**

వరంగల్ జిల్లా బాలానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన అక్రమాల వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి సంచలనం సృష్టిస్తోంది. 2017-18 కాలంలో ఈఓగా పనిచేసిన నాగేశ్వర రావు శాశ్వత కల్యాణ టికెట్ల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడ్డాడన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. శ్రీ స్వామివారి శాశ్వత కళ్యాణం టికెట్లలో రసీదు బుక్ నెం.3లోని 201 నుంచి 300 వరకు ఉన్న 100 టికెట్లను విక్రయించి, ఒక్కోటి రూ.6,500 చొప్పున మొత్తం రూ.6,50,000 వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని డే బుక్‌లో నమోదు చేయకుండా, ప్రభుత్వ ఖాతాకు జమ చేయకుండా మాయం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమాలను కప్పిపుచ్చేందుకు రసీదు బుక్కుల నిర్వహణలో గందరగోళం సృష్టించి, కొన్ని రికార్డులను మాయం చేసి బుక్ పోయింది అనే కథనాన్ని సృష్టించినట్లు ఫిర్యాదు చెబుతోంది. ఆలయ చైర్మన్ సంతకాలతో తప్పుడు తీర్మానాలు రూపొందించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై వరంగల్ జోన్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సీరియస్‌గా స్పందించారు. ఈఓ నాగేశ్వరరావు పని చేసిన కాలానికి సంబంధించిన అన్ని రికార్డులను తక్షణమే సమర్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

# మంత్రి ఇలాకాలో ఇసుకాసురులు

## పారదర్శక పాలనపై మాఫియా పంజా

**వేద న్యూస్, ఫోకస్ టీమ్**

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అంటేనే ఒక హుందాతనం, విలువలతో కూడిన రాజకీయాలకు నిలువుటద్దం. ఆయన తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అవినీతికి వ్యతిరేకంగా, పారదర్శకతకు అనుకూలంగా గళం విప్పుతూనే ఉంటారు. అయితే, దురదృష్టవశాత్తూ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలోని మహదేవపూర్ మండలం, బ్రాహ్మణపల్లి ఇసుక రీచ్‌లో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మంత్రిగారి సుపరిపాలనకు మాయని మచ్చలా మారుతున్నాయి. అసెంబ్లీ వేదికగా ప్రజాస్వామ్య విలువలు, అవినీతి రహిత పాలన గురించి మంత్రి గంభీరంగా ప్రసంగిస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆయన పేరు చెప్పుకుని కొందరు అక్రమార్కులు ఇసుక దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. మంత్రిగారికి తెలియకుండానే కొందరు పెద్దలు ఇక్కడ సమాంతర రాజ్యాంగాన్ని నడుపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### డీడీలున్నా తప్పని తిప్పలు

- మామూళ్లు ఇస్తే తప్ప రీచులలో కదలని లారీలు
- లోడింగ్ కావాలంటే రూ. 1700 నుంచి రూ. 3700 ఇవ్వాల్సిందే
- బ్రాహ్మణపల్లి ఇసుక రీచులో రోజుకు లక్షల రూపాయల వసూళ్ల పర్వం
- ప్రశ్నిస్తే మంత్రి మనుషులం అంటూ బెదిరింపులు
- ఇంత జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- కలెక్టర్ ఆదేశాలూ లెక్క చేయని వైనం
- మాఫియా ఆగడాలు అరికట్టాలని లారీ డ్రైవర్ల వేడుకోలు

### డీడీలున్నా తప్పని దోపిడీ

ప్రభుత్వ నిబంధనల ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా డీడీలు చెల్లించి, చట్టబద్ధంగా ఇసుకను తీసుకెళ్లడానికి వచ్చే లారీ డ్రైవర్లకు బ్రాహ్మణపల్లి రీచ్‌లో చుక్కలు కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఒక్క రూపాయి కూడా అదనంగా చెల్లించాల్సిన అవసరం లేకపోయినప్పటికీ, ఇక్కడ కాంట్రాక్టర్ల ఆగడాలు మిన్నంటుతున్నాయి. లారీ లోడింగ్ పాయింట్ వద్దకు వెళ్లాలంటే అధికారిక రుసుము కాకుండా, అదనంగా భారీ మొత్తంలో మామూళ్లు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ఈ అక్రమ వసూళ్లు డ్రైవర్ల పాలిట యమపాశంలా మారాయి. కష్టపడి పని చేసుకునే పేద డ్రైవర్ల శ్రమను దోచుకుంటూ, ఈ మాఫియా శక్తులు కోట్లు గడిస్తున్నాయి.

### సన్న, దొడ్డు ఇసుకకు వేర్వేరు రేట్లు

బ్రాహ్మణపల్లి రీచ్‌లో కాంట్రాక్టర్ మనుషులు సాగిస్తున్న వసూళ్లు విస్తుగొలిపిస్తున్నాయి. లోడింగ్ కావాలంటే ఒక్కో లారీకి సన్న ఇసుక అయితే ఏకంగా రూ. 3700, దొడ్డు ఇసుక అయితే రూ. 1700 అదనంగా చెల్లించాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారు. ఈ అక్రమ వసూళ్లకు ఎలాంటి రసీదులు ఉండవు, కేవలం కాంట్రాక్టర్ జేబుల్లోకి వెళ్లే నల్లధనం ఇది. రోజుకు వందలాది లారీలు వెళ్లే ఈ రీచ్‌లో ఈ లెక్కన రోజుకు ఎన్ని లక్షలు, నెలకు ఎన్ని కోట్లు దోచుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ అక్రమ వసూళ్లను ఎవరైనా సామాన్య డ్రైవర్లు గానీ, లారీ యజమానులు గానీ ప్రశ్నిస్తే, వెంటనే కాంట్రాక్టర్ అనుచరులు తమ అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు పేరును అడ్డం పెట్టుకుని, ఆయన ప్రతిష్టను దిగజార్చేలా ఈ మాఫియా శక్తులు ప్రవర్తిస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### అధికారుల మౌనం..

మంత్రిగారి నియోజకవర్గంలో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతుంటే జిల్లా యంత్రాంగం, టీజీఎండీసీ అధికారులు ఏం చేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కలెక్టర్ రాహుల్ శర్మ పారదర్శకతపై ఎన్ని ఆదేశాలు ఇచ్చినా, క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం కాంట్రాక్టర్లతో చేతులు కలిపారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ వసూళ్లను అడ్డుకోవాల్సిన వారే అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకుంటున్న స్టాక్ యార్డ్ సిబ్బంది తీరు చూస్తుంటే, ఈ దోపిడీలో కింది స్థాయి నుండి పై స్థాయి వరకు వాటాలు అందుతున్నాయా? అన్న అనుమానం కలుగుతోంది.

# కాలుష్యం వెదజల్లుతున్న రెడీమిక్స్ ప్లాంట్



- పాఠశాలలు, దేవాలయాలు, పోలీస్ స్టేషన్ పక్కనే ప్లాంట్
- పరీక్షలు రాస్తున్న విద్యార్థుల ఇబ్బందులు.. ఆరోగ్యంపై ప్రభావం
- కలెక్టర్ జోక్యం చేసుకోవాలని కోరుతున్న ప్రజలు

**వేద న్యూస్, నల్లబెల్లి**



నల్లబెల్లి మండల కేంద్రంలో జనావాసాల మధ్య నడుస్తున్న కాంక్రీట్ రెడీమిక్స్ ప్లాంట్ స్థానిక ప్రజలకు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, సమీప ప్రభుత్వ పాఠశాలలు, సీతారామాల య ం, సాయినాథ ఆలయం, పోలీస్ స్టేషన్ ప్లాంట్‌కు కొద్ది మీటర్ల దూరంలో ఉండటంతో దుమ్ము ధూళి నిత్యం చుట్టుముట్టుతోంది. ప్రస్తుతం పరీక్షల సమయం కావడంతో పరిస్థితి మరింత విషమంగా మారింది. పరీక్షా గదుల్లో దుమ్ము నిండిపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆశ్రమ పాఠశాల హాస్టల్, కిచెన్, డైనింగ్ హాల్, స్టడీ రూమ్స్, తరగతి గదులు అన్నీ ధూళి పొరతో కప్పుకుపోయి చిన్నారుల ఆరోగ్యంపై ముప్పు ఏర్పడింది. విద్య కోసం వచ్చిన మేము దుమ్ములో మునిగిపోవాలా? అంటూ విద్యార్థులు, గురువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులను సంప్రదించడానికి ప్రయత్నించిన వారిని ప్లాంట్ సిబ్బంది అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. మా బాధలు ఎవరికి చెప్పాలి? మా ఊపిరికోసం కూడా మేమే పోరాడాలా? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంపై అధికారుల నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. రెడీమిక్స్ ప్లాంట్ వల్ల వ్యాపిస్తున్న దుమ్ము కాలుష్యాన్ని అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్లాంట్‌ను జనావాసాలకు దూరంగా తరలించాలని జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యుత్ శాఖ సిబ్బంది కుటుంబాలకు రూ. కోటి చెక్కులు

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

విద్యుత్ శాఖలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, ప్రతి కుటుంబానికి రూ.1 కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రుల సమక్షంలో బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో మరణించిన ఓర్సు సురేష్, ముఖ్తార్ బేగ్ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా చెక్కులు అందజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంలో ముందుండిన విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ముఖ్యమంత్రి అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగులు సేవల సమయంలో ఎదుర్కొనే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ విధమైన బీమా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాల విస్తరణపై కూడా ముఖ్యమంత్రి వివరించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. సీపెక్ సర్వే ప్రకారం గుర్తించిన కుటుంబాలందరికీ రూ.5 లక్షల బీమా వర్తింపజేస్తున్నామని చెప్పారు. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు ప్రత్యేక కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల్లో మనోధైర్యం నింపేందుకు ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అసెంబ్లీ సమావేశాల సమయంలో నిర్వహించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రభుత్వంపై నమ్మకం పెంపొందించే విధంగా సంక్షేమ చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ కమిటీ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో పలు శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్యోగుల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ చర్యలు బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పెంచుతాయని భావిస్తున్నారు.



# యుద్ధం జరుగుతోంది.. వాటర్ బాటిల్స్ ఇవ్వలేం..!

### 'ఎక్స్'లో ప్రశ్నించిన ప్రయాణికుడికి ఆర్టీసీ సమాధానం

- ప్రత్యామ్నాయాలు అన్వేషించరు.. టిక్కెట్ ధరలూ తగ్గించరు
- ఏసీ, సూపర్ లగ్జరీ ప్యాసింజర్లకు తప్పని తిప్పలు
- రోడ్డు రవాణా సంస్థ అధికారుల తీరుపై ప్రయాణికుల తీవ్ర అసంతృప్తి

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి**

ప్రజలకు ప్రయాణాన్ని, రవాణాను సులభతరం చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ ఈ మధ్య కాస్త 'దారి తప్పినట్టు' కనిపిస్తోంది. ప్రయాణీకుల భద్రత, క్షేమమే తమ ప్రాధాన్యం అని చెప్పుకునే ఆ సంస్థ, అధికారుల మాటలు 'నీటి మీద రాతల్లా' కనిపిస్తున్నాయి. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ.. ఆర్టీసీకి చెందిన లహరి, గరుడ ప్లస్, రాజధాని వంటి ఏసీ, సూపర్ లగ్జరీ వంటి నాన్‌ఏసీ బస్సుల్లో ప్రయాణించే ప్యాసింజర్లకు అందాల్సిన వాటర్‌బాటిల్స్ అందకపోవడమే. గత కొన్ని రోజులుగా తెలంగాణవ్యాప్తంగా ఈ బస్సుల్లో వాటర్ బాటిల్స్ అందడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. ప్రయాణీకుల నుంచి పలు ఫిర్యాదులు అందుతున్నప్పటికీ.. అధికారుల నుంచి మాత్రం పరిష్కారం లభించడం లేదు. బస్సులలో వాటర్ బాటిల్స్ అందడంలేదంటూ వరంగల్ కు చెందిన గోవర్ధన్ ఎక్స్ వేదికగా ప్రశ్నించగా యుద్ధం కారణంగా ఈ పరిస్థితి తలెత్తినట్టు ఆర్టీసీ నుంచి సమాధానం రావడం గమనార్హం. వివరాల్లోకెళ్తే.. వాస్తవానికి ఏసీ, సూపర్ లగ్జరీ బస్సుల్లో ప్రయాణించేవారికి ఆర్టీసీ తప్పకుండా వాటర్ బాటిల్స్ అందించాలి. ఎందుకంటే.. ఈ వాటర్ బాటిల్ కి కూడా టిక్కెట్ ధరలోనే చార్జ్ చేస్తారు. కానీ గత కొన్ని రోజుల నుంచి ఈ బస్సులలో ప్రయాణించేవారికి వాటర్ బాటిల్స్ అందడం లేదు. ఈ విషయాన్ని పలువురు ప్రయాణీకులు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా..భిన్న సమాధానాలు వినబడ్డాయి. అయినా సమస్యకు మాత్రం పరిష్కారం దొరకలేదు.

### ఎక్స్‌లో ప్రయాణీకుడి పోస్ట్

ఈనెల 20న వరంగల్ కు చెందిన గోవర్ధన్ అనే యువకుడు హన్మకొండ బస్టాండ్ నుంచి ఉప్పల్ కు వెళ్లేందుకు రాజధాని బస్సులో ప్రయాణించాడు. అయితే ఆ బస్సులో వాటర్ బాటిల్స్ అందించకపోవడంపై ఆర్టీసీ డ్రైవర్ ను ప్రశ్నించాడు. అయితే 'పై నుంచి సరఫరా ఆగిపోయింది' అని డ్రైవర్ సమాధానమిచ్చాడు. ఇక ఇదే విషయమై స్పష్టమైన వివరణ కోసం సదరు ప్రయాణికుడు ఎక్స్ వేదికగా తెలంగాణ ఆర్టీసీని ప్రశ్నించాడు. ప్రయాణికులకు కొన్ని రోజులుగా బస్సులలో వాటర్ బాటిల్స్ అందటం లేదనీ, వాటిని అందించలేని క్రమంలో టిక్కెట్ ధరలనూ తగ్గించడం లేదని తెలంగాణ ఆర్టీసీ సంస్థను, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ట్యాగ్ చేస్తూ తన పోస్ట్ లో పేర్కొన్నారు.

### యుద్ధంతో ముడిసరుకుపై ప్రభావం: ఆర్టీసీ

ఇందుకు స్పందించిన ఆర్టీసీ సంస్థ.. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధాన్ని కారణంగా పేర్కొంది. యుద్ధం కారణంగా ముడి సరుకుపై ప్రభావం పడుతోందనీ, దీంతో బస్సుల్లో అందించాల్సిన వాటర్ బాటిల్స్ ను అందించలేకపోతున్నామని సమాధానమిచ్చింది.



అయితే ఆర్టీసీ ఇచ్చిన సమాధానం పలువురుని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇతర ఏ సంస్థలు, బ్రాండ్లకు చెందిన వాటర్ బాటిల్స్ సరఫరాకు లేని సమస్య ఆర్టీసీకి మాత్రమే రావడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ యుద్ధమే కారణమైతే ఆర్టీసీ అధికారులు ఇతర ప్రత్యామ్నాయ మార్గాలను ఎందుకు అన్వేషించడం లేదు? వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోనైనా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? కనీసం టిక్కెట్ ధరలనైనా ఎందుకు తగ్గించడం లేదు? ఆర్టీసీకి ప్రయాణీకుల క్షేమంపై ఉన్న శ్రద్ధ ఇదేనా? అని ప్రయాణీకులు అంటున్నారు.

### ఆదాయం మీదే ధ్యాసా.. ప్రయాణీకులపై శ్రద్ధ వద్దా..?

ఇక బస్టాండ్లలోని దుకాణాల్లో వాటర్ బాటిల్ ఎంఆర్పీకి మించి అమ్ముతున్నారనీ, అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణమని వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పండుగల పేరిట టిక్కెట్ల రేట్లను అమాంతంగా పెంచిన ఆర్టీసీ.. ప్రయాణీకుల జేబులను గుల్ల చేస్తోంది. కోట్ల రూపాయల్లో ఆదాయాన్ని గడిస్తూ తన గల్లా పెట్టె నింపుకుంటోంది. కానీ.. ప్రయాణీకులు క్షేమాన్ని మాత్రం గాలికొదిలేస్తోందనే విమర్శలు విని పిస్తున్నాయి. ఈ విషయంలో ఆర్టీసీ సంస్థ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు డిమాండ్ చేస్తున్నారు.




# సిరిసిల్ల కోర్టుకు బాంబు బెదిరింపు



### ఈ-మెయిల్ ద్వారా హెచ్చరిక

- రంగంలోకి బాంబు స్క్వాడ్
- కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు

**వేద న్యూస్: సిరిసిల్ల**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానానికి గుర్తు తెలియని వ్యక్తుల నుండి బాంబు బెదిరింపు రావడం సోమవారం నాడు తీవ్ర కలకలం సృష్టించింది. జిల్లా కోర్టు అఫీషియల్ ఈ-మెయిల్ ఐడీకి ఒక సందేశం పంపిన దుండగులు, కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టి పేల్చివేస్తామని హెచ్చరించారు. సోమవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న కోర్టు సిబ్బంది, మెయిల్‌ను గమనించి వెంటనే ఉన్నతాధికారులను, పోలీసులను అప్రమత్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీమ్స్ కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ స్థలాల్లో గంటల తరబడి విస్తృతంగా తనిఖీలు చేశారు.

# ఐటీ ఉద్యోగులు.. యువతే లక్ష్యం

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి**

క్యూనెట్ పేరుతో నడుస్తున్న మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసంపై హైదరాబాద్ నగర పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం భారీ దాడి నిర్వహించింది. విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ పేరిట సాగుతున్న ఈ అక్రమ డబ్బు చలామణి వ్యవస్థను ఛేదిస్తూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో 32 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల ప్రకారం ఈ నెట్‌వర్క్ కోట్ల రూపాయల మోసాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఐటీ ఉద్యోగులు, యువతను లక్ష్యంగా చేసుకుని అధిక లాభాలు వస్తాయని మోసపూరిత హామీలు ఇచ్చి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చాలా మంది ఈ వలలో చిక్కుకున్నారని అధికారులు తెలిపారు. ఈ వ్యవహారంపై స్పందించిన ఉన్నతాధికారి వీసీ సజ్జనార్, ప్రజలు ఇటువంటి త్వరగా సంపన్నులవుతారు అనే వాగ్దానాలకు లోనుకావద్దని హెచ్చరించారు. పెట్టుబడుల పేరుతో నమ్మించి మోసం చేసే సంస్థలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి పథకాల్లో చేరడం, ప్రచారం చేయడం కూడా చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) చట్టం, 1978 ప్రకారం ఇటువంటి అక్రమ కార్యకలాపాలు నేరంగా పరిగణించబడతాయని పోలీసులు తెలిపారు.

# సర్కార్ ఆస్పత్రిలో రోగుల అవస్థలు

- ఓపీ కోసం గంటల తరబడి క్యూలు
- సమయానికి హాజరుకాని డాక్టర్లు
- వేములవాడ ఏరియా హాస్పటల్లో వైద్య సేవలపై ప్రజల ఆగ్రహం





**వేద న్యూస్, వేములవాడ:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆసుపత్రిలో పేషెంట్ల పరిస్థితి రోజురోజుకూ విషమంగా మారుతోంది. అనారోగ్యంతో వచ్చే ప్రజలు ముందుగా ఓపీ తీసుకోవడానికి గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓపీ తీసుకున్న తర్వాత డాక్టర్ వద్దకు వెళ్లినా, పలుమార్లు డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఖాళీ కుర్చీలు మాత్రమే కనిపిస్తున్నాయని పేషెంట్లు చెబుతున్నారు. పలు విభాగాల్లో ఒక్క డాక్టర్ మాత్రమే ఉండటం వల్ల వచ్చిన వారందరికీ చికిత్స అందడం కష్టంగా మారుతోంది. కొంతమంది డాక్టర్లు మధ్యాహ్నం 12-1 గంటల తరువాత మాత్రమే విధులకు హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గంటల తరబడి వేచి ఉన్న పేషెంట్లు అలసటతో ఇబ్బందులు పడుతున్నా, సరైన స్పందన లభించడం లేదని బాధితులు వాపోతున్నారు. డ్యూటీకి రాని డాక్టర్లకు జీతాలు ఎందుకు? అంటూ పేషెంట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకుని వైద్య సేవలను మెరుగుపరచాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వారం రోజుల్లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- రైతులు తక్కువ ధరలకు అమ్ముకోవద్దు
- మార్కెట్ యార్డులో ఏర్పాటుకు చర్యలు
- రైతులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ



**వేద న్యూస్, చొప్పదండి:**

మొక్కజొన్న పంట కోత సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో రైతులు తమ పంటను తక్కువ ధరలకు అమ్ముకోవద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మి లాభాలు పొందాలని కోరారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజుల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. మార్కెట్ యార్డులో స్థలం కొరత కారణంగా ధాన్యం ఆరబెట్టడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులోని స్థలాన్ని వినియోగించేందుకు అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. రైతుల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే స్పందనకు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెరుమాండ్ల రవీందర్, ఈర్లస్వామి, చిలుక సంజీవ్, పత్తిపాక నరేష్, యాంసాని సాంబమూర్తి పాల్గొన్నారు.

# హైటెన్షన్ విద్యుత్ స్తంభాల పేరుతో రైతు టేకు చెట్ల నరికివేత

- బూరుగుపల్లిలో విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం
- ఎలాంటి అడ్డంకి లేకపోయినా నరకడం అన్యాయం.. బాధిత రైతు



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ పనుల పేరుతో రైతు పొలంలోని టేకు చెట్లను నరికివేసిన ఘటన కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన కొలుపుల శ్రీనివాస్ పొలంలో కరీంనగర్ దిశగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్థంభాల పనుల్లో భాగంగా, పొలం పరిధిలో ఉన్న టేకు చెట్లను ఎక్కడికక్కడ నరికివేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ప్రశ్నించగా, ఆఫీస్ ఆదేశాల మేరకే నరికాం అని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. స్థంభాలకు ఎలాంటి అడ్డంకి లేకపోయినా తన చెట్లను నరికివేయడం అన్యాయమని, తనకు ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం బాధాకరమని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పొలాల్లో చెట్లు నరికే ముందు వారికి సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఉందని, అలా చేయకపోవడం సరైంది కాదని స్థానిక రైతులు పేర్కొన్నారు. ఈ ఘటనపై అధికారులు దృష్టి సారించి రైతుకు న్యాయం చేయాలని కోరుతున్నారు

# బడ్జెట్‌లో విద్యారంగానికి అరకొర నిధులు

- ఏబీవీపీ ఆందోళన
- మెట్‌పల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**వేద న్యూస్, మెట్‌పల్లి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌లో విద్యారంగానికి తగిన నిధులు కేటాయించలేదని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మెట్‌పల్లి శాఖ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ శాస్త్రి విగ్రహం వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంగళపల్లి మారుతి మాట్లాడుతూ.. రూ.3,24,234 కోట్ల బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.26,734 కోట్లు (7.9%) మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని విమర్శించారు. ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధి పేరుతో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు అధ్వానంగా మారాయని, మధ్యాహ్న భోజన పథకంలో కూడా లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కలికోట ప్రణీత్, ఆర్ సాయి కుమార్, అజయ్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఆహ్వానం

- మార్చి 29న నిర్వహణ.. పూర్వ విద్యార్థులకు పిలుపు



**వేద న్యూస్, హనుమకొండ:**

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపనకు 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మార్చి 29న ప్లాటినం జూబ్లీ వేడుకలు నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిని ఆహ్వానించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఇటీవల కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.28 కోట్లు మంజూరు కావడంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 'గరికపాటి' పై ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం

- వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్



**వేద న్యూస్, వేములవాడ రూరల్:**

వేములవాడలో ధర్మ టీచర్ యూనియన్ (డీటీయూ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజనంపై ప్రవచనకర్త గరికపాటి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ.. పాఠశాలల మధ్యాహ్న భోజనంపై చేసిన వ్యాఖ్యలు ఆక్షేపణీయమని పేర్కొన్నారు. దేశంలో కోట్లాది పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టబడిందన్నారు. ఈ పథకంలో భాగంగా విద్యార్థులకు గుడ్లు అందించడం జరుగుతుండగా, దానిపై వ్యాఖ్యలు చేయడం నిరుపేద విద్యార్థులను అవమానించడమేనని విమర్శించారు. టిపిటిఎఫ్ వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి దూస సంతోష్ మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్నదని, ఇది ఆహార భద్రత చట్టంలో భాగమని తెలిపారు. ఈ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని, పిల్లలకు పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గరికపాటి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిటియు జిల్లా గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, కో-కన్వీనర్లు గొట్టిముక్కల శేఖర్, మల్యాల రామస్వామి, బిటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దీకొండ విజయ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యారం లక్ష్మీనారాయణ, బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడు

- కేయూ వీసీ ప్రతాపరెడ్డి
- ఘనంగా సంస్మరణ సభ నిర్వహణ
- లింగమూర్తి సేవలను స్మరించిన విద్యావేత్తలు, నేతలు



**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

కాకతీయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ లింగమూర్తి గొప్ప పాలనా దక్షుడని కేయూ వీసీ కర్నాటి ప్రతాపరెడ్డి కొనియాడారు. ఇటీవల మృతి చెందిన లింగమూర్తి సంస్మరణార్థం పూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో యాదిసభ ఘనంగా నిర్వహించారు. కేయూ జర్నలిజం విభాగం సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీసీ, లింగమూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ, యూనివర్సిటీ అభివృద్ధికి లింగమూర్తి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇచ్చి, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ, లింగమూర్తి స్వార్థరహిత సేవలకు నిదర్శనమని కొనియాడారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ వీసీ ఇక్బాల్ అలీ ఆయనను ప్రతిభావంతుడైన విద్యావేత్తగా అభివర్ణించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, లింగమూర్తి తనకు తండ్రి సమానమని, ఆయన మార్గదర్శకత్వంలోనే ఎదిగినట్లు తెలిపారు. ఆయన సేవలు యూనివర్సిటీ ఉన్నంతకాలం చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు ఆచార్య లింగమూర్తి పేరు పెట్టాలని సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాల నాయకులు, బోధనేతర సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

# భద్రకాళి దేవాలయానికి 50 కూల్ క్యాన్ల అందజేత

- మార్వాడి మిత్రమండలి సేవా కార్యక్రమం



**వేద న్యూస్, వరంగల్:**

నగరంలోని ప్రసిద్ధ భద్రకాళి దేవాలయానికి వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు 50 కూల్ క్యాన్లను అందజేశారు. గౌరవ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ల సమక్షంలో మార్వాడి మిత్రమండలి సభ్యులు ఈ క్యాన్లను దేవాలయ డిప్యూటీ కమిషనర్ మరియు ఈవో రామాల సునీతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణ, మోత్కూరి మయూరి-రామేశ్వర్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు తదితరులతో పాటు మార్వాడి మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# మెట్టుగుట్టపై శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**వేద న్యూస్, మడికొండ:**

వరంగల్ మహానగరంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన మెట్టుగుట్టపై గల సీతారామచంద్ర స్వామి, మెట్టురామలింగేశ్వర స్వామి దేవస్థానాలలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు సోమవారం ఉదయం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మంత్రపుష్పం నిర్వహించగా, సాయంత్రం విఖనస మహాముని పూజ, స్తోత్రాలు, తీర్థగోష్టి కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా 64వ డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికా నరోత్తం రెడ్డి దంపతులు స్వామివారికి కళ్యాణ వస్త్రాలు, అర్చకులకు దీక్షా వస్త్రాలు సమర్పించారు. అలాగే గోకె కల్పన-కరుణాకర్ దంపతులు సుమారు రూ.1.70 లక్షల విలువైన రెండు హుండీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం మార్చి 24, 2026

# రోడ్డు తవ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

గ్రేటర్ వరంగల్ నగరం 40వ డివిజన్ ఉర్సు ప్రాంతంలో కొందరు వ్యక్తులు రోడ్డును తవ్వి వదిలేశారు. దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. చర్యలు తీసుకోవాలని అధికారులను కోరిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ స్థానిక నాయకులు సోమవారం ఉర్సు బైపాస్ రోడ్డులో నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. దీనితో వాహనాలు కొద్దిసేపు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బత్తిని అఖిల్, పూజారి విజయ కుమార్, ఆవునూరి రామ్మూర్తి, ఆవునూరి ఆనందం, బత్తిని నవీన్,కట్కూరి రాజేష్, ఆవునూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**- అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసుల అడ్డుకట్ట**



**వేద న్యూస్, కాజీపేట:**

హైదరాబాద్‌లో 6 గ్యారంటీల అమలుకు డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. సోమవారం ఈ కార్యక్రమానికి బయలుదేరిన కాజీపేటకు చెందిన పలువురు నాయకులను అదుపులోకి తీసుకుని కాజీపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం, అమర్నాథ్ రెడ్డి, చిర్ర నర్సింగ్ గౌడ్, పెసరు తిలక్ కుమార్, కల్పదాస్ రామ్ మనోహర్, ఉడతల బాబురావు, కోవెల జీవన్ ప్రకాష్, భగవాన్దాస్ ఉపాధ్యాయ, ఈసంపల్లి కరుణాకర్, రిషివర్ధన్ తదితరులు ఉన్నారు.

# అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**- న్యూ డెమోక్రసీ నేత రాచర్ల బాలరాజు పిలుపు**



**వేద న్యూస్ , వరంగల్ టౌన్ :**

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 95వ సంస్మరణ కార్యక్రమము గవి చర్ల క్రాస్ జంక్షన్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు.ముందుగా కామ్రేడ్ భగత్సింగ్ తదితరులను స్మరిస్తూ వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై భారత యువ కిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం పార్లమెంట్ పై బాంబులు వేసి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారని వీరిని 1931 సంవత్సరంలో ఈ రోజున బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఉరితీసారని అన్నారు. 75 సంవత్సరాల క్రితం జరిగిన అధికార మార్పిడి లో నాటి బ్రిటిష్ వాడికంటే నేడు దేశంలో అనేక సామ్రాజ్య వాద దేశాలు తిష్ట వేసాయని ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదులు దేశంలోని సంపద ప్రజల శ్రమను దోచుకుంటున్నయని ఆయన విమర్శించారు. గత కాంగ్రెస్ పీవీ నరసింహారావు ప్రభుత్వము 1991 సంవత్సరంలో నూతన ఆర్థిక విధానాలు అమలు చేసి దేశ ప్రజలకు ద్రోహం చేసిందని ఇటీవల మోడీ ప్రభుత్వం మధ్యంతర స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసి కాంగ్రెస్ పార్టీ అడుగుజాడలలో నడుస్తూ మరోసారి దేశ ద్రోహానికి పాల్పడిందని ఆయన అన్నారు.రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ శాంతి కోసం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి సమాధి చేయబడిందన్నారు. అమెరికా దాని మిత్ర దేశాలు ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా సంఘీభావ ఉద్యమాలు చేయాలని, మోడీ ప్రభుత్వం అనుసరించే సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు అధ్యక్షత వహించగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పూసల సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు గద్దల ప్రభాకర్, ఎండి ఖాన్ ఏలియా బండి వెంకటేశ్వర్లు, రాజు, సుద్దాల వీరయ్య, ఎండి అక్బర్, ఇనుముల కృష్ణ, సాంబయ్య, మంది నారాయణ, మన్నె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వాచ్మెన్ ఆత్మహత్య

**వేద న్యూస్, కాజీపేట:**

కాజీపేట దర్గా రోడ్‌లోని ఎస్వీఎస్ఎల్ ఆర్కేడ్ కాంప్లెక్స్‌లో వాచ్మెన్‌గా పనిచేస్తున్న పంజాలా బాను చందర్ (38) అనారోగ్యంతో బాధపడుతూ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు వెంకటాపూర్ గ్రామానికి చెందినవాడని, నెల్లికుదురు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కాజీపేట పోలీసులు తెలిపారు.

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

**- అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పోలీసుల చర్యలు**




**వేద న్యూస్, గంగాధర:**

గంగాధర మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామునే నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ చర్యపై బీజేపీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిపక్షాలపై అరెస్టుల ద్వారా అణచివేతకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఇకపై మరింత తీవ్రంగా ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాల గోడలపై రాజకీయ చిత్రాలు

**- బీజేపీ నేత ఆగ్రహం**

**- విద్యాసంస్థలను రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచన**



**వేద న్యూస్, చొప్పదండి:**



తాడురి శివ కృష్ణ

చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల గోడలపై రాజకీయ నాయకుల చిత్రాలు వేయడాన్ని బీజేపీ నాయకుడు తాడూరి శివకృష్ణ తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులు చదువుకునే పాఠశాలలను రాజకీయాలకు దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల పన్నుల డబ్బుతో నడుస్తున్న ప్రజా ఆస్తులని, అలాంటి ప్రదేశాల్లో రాజకీయ చిత్రాలు వేయడం తగదన్నారు. పాఠశాలల గోడలపై విద్యకు సంబంధించిన అంశాలు, ప్రేరణాత్మక సందేశాలు మాత్రమే ఉండాలని సూచించారు. ఇప్పటికీ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత ఉన్న సమయంలో, గోడలపై రాజకీయ చిత్రాలు వేయడం ప్రాధాన్యతల లోపాన్ని సూచిస్తోందని విమర్శించారు. తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి అవసరాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వేములవాడలో నిరుపయోగంగా 104

**- నిర్వహణ లోపంతో పక్కనపడ్డ అంబులెన్స్**



**వేద న్యూస్, వేములవాడ:**

వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 104 వాహనం నిరుపయోగంగా మారింది. సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో కొంతకాలంగా వాహనాన్ని పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. దీంతో వాహనంపై చెత్త పేరుకుపోయి శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. అత్యవసర వైద్య సేవలకు ఉపయోగపడాల్సిన వాహనం ఇలా నిర్లక్ష్యానికి గురవడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాహనానికి మరమ్మతులు చేయించి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# డిజిటల్ రికార్డుల నిర్వహణలో అలసత్వం వద్దు



**వేద న్యూస్, మందమర్రి :**

మందమర్రి ఏరియాలోని వివిధ గనుల విభాగాలలో విధులు నిర్వహిస్తున్న సంక్షేమ అధికారులతో డిజిఎమ్ (పర్సనల్) అశోక్ అధ్యక్షతన జిఎం కార్యాలయములో సోమవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఏరియాలోని సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, పర్సనల్ ఆఫీసర్ అసిస్టెంట్లు, డీలింగ్ క్లర్కులతో జరిగిన ఈ సమావేశంలో 2022 నుండి 2025 వరకు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్న ఉద్యోగుల పరిస్థితిని క్షుణ్ణంగా చర్చించారు.2022 సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసుల ప్రస్తుత స్థితిని డీజీఎం పర్సనల్ అశోక్ సమీక్షించారు. విధులకు వరుసగా గైర్హాజరవుతున్న ఉద్యోగులపై తీసుకుంటున్న చర్యలలో ఎటువంటి జాప్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు.దీర్ఘకాలికంగా విధులకు దూరంగా ఉంటున్న ఉద్యోగులకు వెల్ఫేర్ ఆఫీసర్ల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహించాలని, వారి సమస్యలను విశ్లేషించి విధుల్లో చేరేలా ప్రోత్సహించాలని డిజిఎమ్ అధికారులకు సూచించారు. డేటా అప్‌డేషన్ క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని వైడీఏఎంఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేయాలని డీలింగ్ క్లర్కులను, అసిస్టెంట్లను ఆదేశించారు. డిజిటల్ రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని హెచ్చరించారు.దీర్ఘకాలిక గైర్హాజరీ వల్ల ఉత్పత్తి, ఉత్పాదకత దెబ్బతినకుండా, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి తుది నివేదికలు సమర్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో అశోక్ మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వంశీ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు, అన్ని గనుల సంక్షేమాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన ఖచ్చితంగా నమోదు చేయాలి

**- ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహించాలి**

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- జనగణన-2027పై అధికారులకు శిక్షణ ప్రారంభం**



**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జనగణన-2027ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీ గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో చార్జ్ అధికారులు, సహాయకు లు, సాంకేతిక సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో తొలిసారిగా జనగణన డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి దశలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన, రెండో దశలో 2027 ఫిబ్రవరిలో వ్యక్తుల వివరాల సేకరణ జరుగుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, సంక్షేమ కార్యక్రమాల అమలుకు జనగణన కీలకమని పేర్కొన్నారు. ఆరోగ్యం, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, ఉపాధి వంటి అంశాలపై సమగ్ర సమాచారం లభిస్తుందని తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్లు శ్రేయ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి ప్రధాన కార్యదర్శి పుల్లూరి లక్ష్మణ్ కి సన్మానం



**వేద న్యూస్, మందమర్రి :**

మంచిర్యాల డిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పుల్లూరి లక్ష్మణ్ ని మందమర్రి మండల యువజన వైస్ ప్రెసిడెంట్ మాయ తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్నూరు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ నిరటి వెంకటేష్, మందమర్రి మండలం సెక్రెటరీ సయ్యద్ సహజ్, మూడరపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్,ధనక్, సూరజ్,రాజేష్,గజల నరేష్ ,రామసాని సురేందర్,చలుమల మహేష్,పెద్ద అక్షయ్, జక్కుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం మార్చి 24, 2026

# బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

**వేద న్యూస్, బోయినిపల్లి:**




రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులను మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ చర్యలకు దిగిందని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు అదే ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తూ ప్రజల స్వరాన్ని నిరోధించడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో జరగనున్న కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రభుత్వ భయాందోళనలకు నిదర్శనమని పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్‌తో పాటు మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, స్థంబంపల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్‌లను ముందస్తుగా అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండనీయం అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి నిర్బంధాలతో తమ పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. ప్రజల కోసం తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.

# ‘ది హ్యూమన్ ఆర్ట్’ పుస్తకావిష్కరణ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల
- మూడు భాషల్లో రచించిన అనిరుధ్ కు అభినందనలు

**వేద న్యూస్, చందుర్తి:**



చందుర్తి గ్రామానికి చెందిన గొట్టె అనిరుధ్ రచించిన ‘ది హ్యూమన్ ఆర్ట్’ పుస్తకాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనిరుద్ మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్ కుమారుడు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తూనే ఖాళీ సమయంలో రచనలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, సర్పంచ్ పులి సత్యం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, ఏఎంసీ డైరెక్టర్ ఇందూరి మధు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దారం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# శనగ, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వేద న్యూస్, పోతంగల్ :**



పోతంగల్ మండల కేంద్రంలోని విశాల పరపతి సంఘం ఆవరణలో శెనగ, పొద్దు తిరుగుడు పువ్వు, కొనుగోలు కేంద్రాలను సోమవారం స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్యా హన్మండ్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు స్థానిక నాయకులతో ప్రారంభించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర శనగ కు 5875, పొద్దు తిరుగుడు పువ్వుకు ధర 7721 ఉందని రైతులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోరు వేయించిన గ్రామ సర్పంచ్

**వేద న్యూస్, రుద్రూర్ :**



వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ముందస్తు చర్యలు చేపట్టారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రుద్రూర్ గ్రామంలోని పలు వార్డులలో బోరు మోటార్లు వేయించారు. రుద్రూర్ గ్రామంలోని 5 వ వార్డులో సోమవారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ బోర్ మోటారు వేయించారు. వేసవికాలంలో కాలనీ ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి ముందస్తుగా బోరు వేయించినట్లు సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ పేర్కొన్నారు. రుద్రూర్ గ్రామంలో నీ పలు వార్డులలో బోర్లు వేయించినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ కాలనీల్లో బోరు మోటార్లు వేయించి మాట నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా కాలని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పార్వతి పూజిత నరేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి

**వేద న్యూస్, నల్లబెల్లి:**




భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లిలో ఘనంగా నివాళులు అర్పించారు. సీపీఐ నాయకుడు చింతకింది కుమారస్వామి నేతృత్వంలో అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, సమానత్వం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల ఆశయాలను నేటి పాలకులు విస్మరిస్తున్నారని విమర్శించారు. పరోక్ష సామ్రాజ్యవాదం దేశ వనరులను దోచుకుంటూ ప్రజలను అణచివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతరం సామాజిక న్యాయం, దేశ రక్షణ కోసం ఏకతాటిపైకి రావాలని, ప్రజా వనరులు ప్రజలకే చేరేలా పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల వర్ధంతి వేడుకలు



**వేద న్యూస్, మందమర్రి :**

దేశం కోసం చిరుప్రాయంలోనే తమ ప్రాణాలను త్రుణప్రాయంగా త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డలైన విప్లవ చైతన్య మూర్తుల వర్ధంతి వేడుకలను మందమరి పట్టణంలోని మనోవికాస్ మానసిక వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల వర్ధంతిని మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పివ్ హాల్ రాణి పివ్ హాల్ దంపతుల ఆధ్వర్యంలో విప్లవ వీరుల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ పీవ్ హాల్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 28, 1907న పంజాబ్‌లోని లియాల్‌పూర్ (ప్రస్తుత పాకిస్తాన్) లోని బంగా గ్రామంలో భగత్ సింగ్ జన్మించారు.కిషన్ సింగ్, విద్యావతి దంపతుల కుమారుడు. చిన్నప్పటి నుంచి దేశభక్తి నేపథ్యం ఉన్న భగత్ సింగ్ కుటుంబ (1907–1931) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, అతివాద విప్లవకారుడు, పంజాబ్‌లో జన్మించిన ఆయన, జలియన్ వాలాబాగ్ దుర్ఘటన చిన్న వయస్సులోనే భగత్ సింగ్‌ను తీవ్రంగా కలచివేసింది. గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని విరమించుకున్నాక, విప్లవాత్మక మార్గం వైపు మళ్లారు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. లాహోర్ పోలీసు అధికారి జాన్ సాండర్స్‌ను (లాలా లజపత్ రాయ్ మరణానికి కారణమైన అధికారిగా భావించి) హతమార్చారు.అసెంబ్లీ బాంబు దాడి (బ్రిటిష్ చట్టాలను నిరసిస్తూ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీలో బాంబులు విసిరారు. జైలులో రాజకీయ ఖైదీల హక్కుల కోసం 116 రోజుల పాటు నిరాహారదీక్ష చేశారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ‘ఇంక్విలాబ్ జిందాబాద్‘ నినాదంతో యువతలో స్ఫూర్తి నింపారు. లాహోర్ కుట్ర కేసులో పాల్గొని, 1929లో అసెంబ్లీలో బాంబులు విసిరినందుకు, 23 ఏళ్ల వయస్సులోనే భగత్ సింగ్ ను రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి ఉరిశిక్ష మార్చి 23, 1931న లాహోర్ జైలులో ఉరితీశారు.

# వీరులకు ఘన నివాళులు




**వేద న్యూస్, మందమర్రి :**

మందమర్రి భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతలు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

**వేద న్యూస్, శంకరపట్నం:**



శంకరపట్నం మండల కేంద్రంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త కోరిమి వెంకటస్వామి మాట్లాడుతూ, భగత్ సింగ్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని పేర్కొన్నారు. ఆయన త్యాగాలు యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు, సిపిఎం, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని రైస్ మిల్లు పనులు నిలిపివేయాలి



**వేద న్యూస్, కోటగిరి :**

కోటగిరి మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కొనసాగుతున్న రైస్ మిల్లు పనులను వెంటనే నిలిపివేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. చట్టవిరుద్ధ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతూ ప్రజల భద్రతను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్, బీజేపీ నాయకులు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, రుద్రూర్ మండల అధ్యక్షులు అలపాటి హరికృష్ణ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**వేద న్యూస్, కోటగిరి :**



కోటగిరి కల్లు గీత సహకార సంఘం సొసైటిలో గత రెండు సంవత్సరాలుగా లెక్కలు చెప్పకుండా ఏక చక్రాధిపత్యం వహిస్తూ అవినీతికి పాల్పడుతున్న తండ్రి, కొడుకులు అయినా డిపో మేనేజ్మెంట్ సాయగౌడ్, కోశాధికారి శ్రీధర్ గౌడ్ లపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని టిసిఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కోటగిరి మండల కేంద్రంలోని ఏఎస్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..60 కల్లుగీత కార్మికుల జీవనాధారంగా ఉన్న కల్లుగీత సహకార సంఘంలో గత రెండు సంవత్సరాల నుండి కోటగిరి డిపో మేనేజ్మెంట్ గా డి.సాయ గౌడ్, క్యాషియర్ గా డి. శ్రీధర్ గౌడ్ కొనసాగుతున్న తండ్రి కొడుకులు ఏక చక్రాధిపత్యం వహిస్తూ సహకార సంఘానికి సంబందించిన ఎలాంటి జమ, ఖర్చులు లెక్కలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తూ లక్షల రూపాయలు దోచుకొని దాచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షేర్ పార్టనర్లకు లెక్కలు చెప్పకుండా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ ఇటు గీత కార్మికుల అటు సొసైటీ సభ్యులకు విభజించి పాలిస్తున్నారని పేర్కొన్నారు. కల్లు సొసైటీని తమ చేతిలోకి తీసుకొని ఇష్టరాజంగా వ్యవహరిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రాజ్యమేలుతున్నారన్నారు. నష్టాలు లాభాలు చూపించకుండా, సొసైటీ సభ్యులకు డబ్బులు పంచకుండా రోజువారీగా వచ్చిన డబ్బులతో విలాసమైన జీవితాలు గడుపుతున్న తండ్రి కొడుకుల పై అధికారులు వెంటనే చట్ట రిత్యా చర్య తీసుకోవాలని చేశారు. ఈ విషయంపై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ కు సైతం లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు. నేటి నుంచి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం గ్రూపు సొసైటీని పాలకవర్గం ద్వారా కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఏ. విఠల్ గౌడ్, టిసిఎస్ ఉపాధ్యక్షులు ఆర్. అరుణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి ఎస్.సాయి బాబా గౌడ్, గౌడ సంఘం నాయకులు ఆర్.శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్.రమేష్ గౌడ్, ఏం.నాగ గౌడ్, ఎస్.శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం మార్చి 24, 2026

## నీటి ప్రాముఖ్యతపై విద్యార్థినీలకు అవగాహన

**వేద న్యూస్, రుద్రూర్ :**



ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాల వికాస్ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ నీటి దినోత్సవం వేడుకలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించి, నీటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలవికాస ప్రతినిధి సాయరెడ్డి మాట్లాడుతూ..ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బందికి సన్మానం

### - సేవలను కొనియాడిన సర్పంచ్ అశోక్

**వేద న్యూస్, నల్లబెల్లి:**




ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా శనిగరం గ్రామపంచాయతీలో పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ ఊటుకూరి అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని సిబ్బందికి శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ శుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య సిబ్బంది సేవలు అమూల్యమని అన్నారు. గ్రామ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సన్మానాలు సిబ్బందికి మరింత ఉత్తేజం ఇస్తాయని అభిప్రాయపడ్డారు.

## తై బజార్, పశువధ వేలం

**వేద న్యూస్, రుద్రూర్ :**

రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సంబంధించిన 2026 -27 సంవత్సరానికి గాను తై బజార్ (వారసంత), పశువధ (మస్లక్) వేలంపాట తేదీ 26-03-2026 గురువారం రోజున ఉదయం 11:00 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బహిరంగంగా వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ దాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు తై బజార్ రూ.45,000, పశువద రూ.10,000 డిపాజిట్లు చెల్లించి పాల్గొనాలని పేర్కొన్నారు.



## హోటళ్లలో ఆరు డొమెస్టిక్ సిలిండర్లు పట్టివేత

**వేద న్యూస్, రుద్రూర్ :**



గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లు వ్యాపార అవసరాలకు వాడుతున్నారన్న సమాచారంతో రుద్రూర్ మండల కేంద్రంలో సివిల్ సప్లయ్ అధికారులు ప్రవీణ్ కుమార్, మహేష్ లు సోమవారం హోటల్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, దాబాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 6 డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార అవసరాల కోసం వినియోగిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## ప్రతి ఇంటికి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - సర్పంచ్ పిల్లల సందీప్

**వేద న్యూస్,నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామని ఆమనగల్లు సర్పంచ్ పిల్లల సందీప్ పేర్కొన్నారు. ఆమనగల్ తూర్పు కాలనీవాసులు తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని సర్పంచ్ దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే స్పందించి బోర్ ను వేశారు. దీంతో ప్రజలు సర్పంచ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లల సందీప్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి నీరు అందిస్తామని అన్నారు. నీరు జీవకోటికి ప్రాణదారం అని తెలిపారు.భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవడం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులపై బీజేపీ ఆగ్రహం

**వేద న్యూస్, నల్లబెల్లి:**



నల్లబెల్లి మండలంలో బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యంపై దాడి అని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వంచన, నమ్మక ద్రోహానికి ఉదాహరణగా మారిందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని, మహిళలు, యువత, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లలో చేసిన వాగ్దానాలు నెరవేర్చలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ముందస్తు అరెస్టుల్లో రంగాపురం రాజు, నాగరాజు, పర్వాతలు, మనోహర్, కోటి, శివ, రమేష్, అనిల్, రాజేష్, నరేందర్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## అంకెల గారడి తప్ప..బడ్జెట్ లో ఏమీ లేదు

### - బీఆర్ఎస్ నాయకులు కట్ట మల్లేష్ గౌడ్

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 సంవత్సరానికి బడ్జెట్ అంకెల గారడి తప్ప కేటాయింపులు లేవని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని శెట్టిపాలెం గ్రామంలో తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. బడ్జెట్లో విద్య,వైద్యం పై ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. మహిళలకు 2500 రూపాయలు, వృద్ధులు వికలాంగులకు కేటాయింపులు లేవన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కల్యాణ లక్ష్మి పథకంలో ఆడపడుచులకు తులం బంగారం పెంపు అని మాయమాటలు చెప్పిందని దుయ్యబట్టారు. ప్రభుత్వం వెంటనే వృద్ధులకు,వికలాంగులకు ఇచ్చే పెన్షన్ ను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సర్పంచ్ పెద్దపంగా సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కాట్రగడ్డ వేణుగోపాలరావు, చంటి దుర్గమ్మ,మట్టమ్మ,కవిత కళ్యాణి, వేణు, శ్రీధర్ వీరస్వామి, కలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి ప్రారంభించిన సర్పంచ్

**వేద న్యూస్, మహాదేవపూర్ :**



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గు పోసి, కొబ్బరి కాయ కొట్టి కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు వార్డు సభ్యులు రాకేష్ , రహిమ బేగం, మమత, లక్ష్మి, ఇమ్రాన్ , సంతోష్ , జయలక్ష్మి , రాజశేఖర్ మరియు ఎంపీడీవో రవీంద్రనాథ్ ,హౌసింగ్ ఏఈ సందీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమాన్ని విస్మరించిన బడ్జెట్

### - ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి సుధ

**వేద న్యూస్, నల్లబెల్లి:**



రాష్ట్ర బడ్జెట్‌లో మహిళా సంక్షేమాన్ని పూర్తిగా పక్కనపెట్టారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ విమర్శించారు. నల్లబెల్లి మండలంలో నిర్వహించిన సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళల కోసం కేటాయించాల్సిన నిధులను ప్రభుత్వం తగ్గించిందని, సంక్షేమ పథకాలపై స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో సగం ఉన్న మహిళలకు బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని అభిప్రాయపడ్డారు. మహిళా భద్రతకు సంబంధించిన విభాగాలు బలోపేతం కాకపోవడం, అంగన్వాడి, ఆశ వర్కర్ల వేతనాల పెంపుపై స్పష్టత లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జమున, యామిని, కోమల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### - వ్యర్థాలు వేరుచేయడం, కంపోస్టింగ్‌పై ప్రాక్టికల్ డెమో

**వేద న్యూస్, నల్లబెల్లి:**



నల్లబెల్లి మండలం కొండాయిల్‌పల్లి గ్రామంలో తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి, చెత్త వేరుచేయడం, కంపోస్ట్ ఎరువు తయారీ విధానాలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. కోఆర్డినేటర్లు సూర్యకిరణ్, శ్రీనివాస్ వివరాలు తెలియజేశారు. మండల పంచాయతీ అధికారి పసర గొండ రవి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రోజువారీ జీవితంలో తడిపొడి చెత్తను వేరు చేయడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ నాగరాజు, కార్యదర్శి రజిత, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుష్కరాల ఏర్పాట్లలో ఆలస్యం చేయద్దు

### - కలెక్టర్ రాహుల్ శర్మ

**వేద న్యూస్, మహాదేవపూర్ :**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా దక్షిణ కాశిగా పేరుగాంచిన ఆలయం కాళేశ్వరంలో మే 21 నుండి జూన్ 1వ తేది వరకు జరగనున్న సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయరాదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి అంత్య పుష్కరాల పనులపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, మిషన్ భగీరథ, ఆర్ అండ్ బి, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులే ఎప్పటి వరకు పనులు పూర్తి చేస్తారో డెడ్‌లైన్ ఇచ్చారని, అట్టి డెడ్ లైన్ ప్రకారం జాప్యం లేకుండా కచ్చితంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా మహాదేవపూర్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులు పురోగతిపై దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులు ఇచ్చిన సమాధానంపై ఏప్రిల్ 30వ తేదీ లోపు పూర్తి చేయాలని, ఏం చేస్తారో నాకు సంబంధం లేదు, ఇచ్చిన టైమ్‌లైన్ ప్రకారం పనులు పూర్తి కావాలని ఆయన స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, రహదారులు, పారిశుధ్యం, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని గుర్తించిన పార్కింగ్ స్థలాలలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, వైద్య, ఇరిగేషన్, దేవాదాయ, విద్యుత్తు, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు

**వేద న్యూస్, కమలాపూర్:**



అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా కమలాపూర్‌లో బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం బీజేపీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు సోమవారం తెల్లవారుజామునే ఈ చర్యలు చేపట్టినట్లు సమాచారం. అరెస్టు చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించగా, తమ అరెస్టు అక్రమమని బీజేపీ నాయకులు ఆరోపించారు. వెంటనే తమ నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిలో కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, ఉప్పల్‌పల్లి సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్, బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, నాయకులు తుమ్మ శోభన్ బాబు, మార్క అశోక్, కరుణాకర్, మౌటం అశోక్, పిల్లి సతీష్ తదితరులు ఉన్నారు.

వేద న్యూస్

మంగళవారం మార్చి 24, 2026

# కారేపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**వేద న్యూస్, కారేపల్లి :**



సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాకు చెందిన మాజీ జడ్పీటీసీ వాంకుడొత్ జగన్ నాయక్ సతీమణి జమున ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుంది. వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు పాత కమలపురంలో గుండెపోటుతో మృతి చెందిన సర్పంచ్ తేజవత్ బాబురావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆదే గ్రామానికి చెందిన కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీటీసీల సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్, మండల రైతుబంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లెందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేశ్, టీడీపీ పాత కమలాపురం గ్రామ పంచాయతీ అధ్యక్షుడు కొత్త తిరుపతయ్య, కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, కొడిమళ్ల వెంకన్న, కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, సపావట్ కోటి, పాతకమలాపురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, రాజేష్, కోటి, దారావత్ వెంకట్, గిరిజన సంఘం నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, బానోతు రాజేష్ నాయక్, ఎన్టీఆర్ సేవా సమితి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త వెంకట్ చౌదరి పాల్గొన్నారు.

# కేయూలో కాగడాలతో మేల్కొలుపు స్ఫూర్తి ర్యాలీ

**– అమర వీరుల త్యాగాలు మార్గదర్శకం: పీడీఎస్యూ నేతలు**

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**




భారత జాతీయోద్యమ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా కాకతీయ యూనివర్సిటీలో పీడీఎస్యూనేతృత్వంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెల్లవారుజామున కేయూ మొదటి గేటు నుంచి రెండవ గేటు వరకు కాగడాలతో మేల్కొలుపు స్ఫూర్తి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్యూనేతలు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం నవయవ్వనంలోనే ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులు, యువతకు ఆదర్శమని అన్నారు. దేశంలో విద్య, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో మార్పులు, నిధుల కొరత, స్కాలర్‌షిప్ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే దేశంలో ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం పరిరక్షణకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అమర వీరుల ఆశయాలను కొనసాగించడమే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూనేతలు గణేష్, హర్షిత, లోకేష్, అనిల్, నాగరాజు, మల్లేష్, ప్రశాంత్, మౌనిక, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌పై ప్రతిపక్షాల విమర్శలు సిగ్గుచేటు

**– అన్ని వర్గాలకు న్యాయం చేసిన ప్రజారంజక బడ్జెట్**
**– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

**వేద న్యూస్, కాజీపేట:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఉందని, అలాంటి బడ్జెట్‌ను ప్రతిపక్షాలు విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కాజీపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క సమగ్రంగా బడ్జెట్ రూపొందించారని తెలిపారు. విద్య, వైద్యం, రైతులకు ప్రాధాన్యం ఇచ్చిన ఈ బడ్జెట్‌ను విమర్శించడం అనవసరమని అన్నారు. గతంలో అభివృద్ధి చేయని ప్రతిపక్షాలు, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, గుర్రం జ్యోతి అమర్నాథ్, రాజారపు స్వామి, వస్కుల శంకర్, పైడిపాల రఘు చందర్, కుర్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చోరువతో పాతికేళ్ల నిరీక్షణకు తెర

**వేద న్యూస్, కారేపల్లి :**



నిరంతర కృషి, అంకితభావం ఉంటే ఏ సమస్యనైనా పరిష్కరించవచ్చని పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత బాలాజీ మరోసారి నిరూపించారు. పోలంపల్లి గ్రామపంచాయతీ రెండో వీధిలో దాదాపు 25 సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఇంటి దారి సమస్యకు ఆమె చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న హేమలత బాలాజీ, ఈ దీర్ఘకాలిక సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎల్ఎల్‌బీ విద్యను అభ్యసించిన ఆమె, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య మూలాలను గుర్తించారు. చట్టపరమైన అంశాలు, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ దారి సమస్యను సామరస్యంగా పరిష్కరించారు. సౌకర్యవంతంగా మారిన రాకపోకలు పాతికేళ్లుగా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానిక నివాసితులు, ఇప్పుడు దారి సుగమం కావడంతో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. "మా కష్టాలను గుర్తించి పరిష్కరించిన సర్పంచ్ గారికి రుణపడి ఉంటాం" అని వారు పేర్కొన్నారు. ఈ పరిష్కార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అనుచరుడు బోడ సెట్ రామ్ నాయక్, ఉప సర్పంచ్ గుగులోత్ సర్వన్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులను వారు ఈ సందర్భంగా అభినందించారు.

**సర్పంచ్ హేమలత బాలాజీ మాటల్లో**

"గ్రామ ప్రజల సమస్యలను నా సొంత సమస్యలుగా భావిస్తాను. 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించడం నాకు ఎంతో తృప్తినిచ్చింది. రాబోయే రోజుల్లో గ్రామాభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదలే లక్ష్యంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి రూ.10,016 విరాళం

**వేద న్యూస్ , కారేపల్లి :**



మనుషులు వెళ్ళిపోయినా వారు చేసిన సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉసిరికాయపల్లికి చెందిన పచ్చిపాల కుటుంబం మరోసారి నిరూపించింది. సింగరేణి మండల పరిధిలోని అనంతరం తండాలో వెలసిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి/నిర్వహణకు ఉసిరికాయపల్లికి చెందిన పచ్చిపాల చిన్న వెంకయ్య మనవలు వెంకట్ యాదవ్ (జ్యోతి ట్రేడర్స్) మరియు యోగి యాదవ్ కలిసి రూ. 10,016 నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ, తమ తాతగారైన చిన్న వెంకయ్య ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితులని, ఆయన ఎల్లప్పుడూ ఇతరులకు సహాయ సహకారాలు అందించడంలో ముందుండేవారని గుర్తు చేసుకున్నారు. "మా తాత ఆశయాలను, ఆయన పేరును నిలబెట్టడమే మా లక్ష్యం. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఇలాంటి దైవ కార్యాలకు మరియు సేవా కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ఆయన ఉద్వేగంగా పేర్కొన్నారు. గ్రామస్తుల సమక్షంలో వితరణ దైవ కార్యం కోసం ముందుకు వచ్చిన పచ్చిపాల కుటుంబాన్ని అనంతరం తండా గ్రామస్తులు మరియు భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతరం తండాకు చెందిన పలువురు యువకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా భూక్య రంజిత్ కుమార్

**వేద న్యూస్ ,కారేపల్లి:**



సింగరేణి మండల రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో కార్యాలయంలో ఆయనను ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. "గ్రామ స్థాయి అభివృద్ధిలో సర్పంచులు వెన్నెముక వంటి వారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలోకి వెళ్లాలంటే సర్పంచుల సహకారం అత్యవసరం" అని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రంజిత్ కుమార్ మండలంలోని అన్ని గ్రామాలను సమన్వయం చేసుకుంటూ, అధికారులతో కలిసి అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆకాంక్షించారు. సమిష్టి కృషితో మండల అభివృద్ధి: భూక్య రంజిత్ కుమార్ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు రంజిత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమిష్టి కృషితో పరిష్కరిస్తాం. రాజకీయాలకు అతీతంగా సింగరేణి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

**– కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని 48, 49, 50, 51 డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్, పన్ను వసూళ్ల తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలోని ఈ–సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, పన్ను చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంత మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయి, ఏ సమయాల్లో సేవలు అందిస్తున్నారు వంటి అంశాలపై విచారించారు. 51వ డివిజన్‌లో రెవిన్యూ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించారు. 50వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంలో, సంబంధిత డివిజన్లకు చెందిన బకాయిల జాబితా, ఇప్పటివరకు జరిగిన వసూళ్ల వివరాలు, ఇంకా వసూలు చేయాల్సిన బకాయిల జాబితా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ జాబితాను ఆధారంగా తీసుకుని, బిల్ కలెక్టర్లు ప్రతి 20 అస్సెస్మెంట్ ల చొప్పున విభజించి వసూళ్లను చేపట్టాలని తెలిపారు. అలాగే, పి.ఓ.ఎస్ యంత్రాలను వినియోగంలో ఉంచి, ప్రజలు స్థానికంగానే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రతి గృహం నుంచి పన్నులు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. 49వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా ఒకే ఇంటికి రెండు లేదా మూడు హౌస్ నంబర్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. 48వ డివిజన్‌లో సుమారు 900 గృహాల నుంచి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచిస్తూ, కొన్ని డివిజన్లలో రూ. లక్షల్లో బకాయిలు ఉన్నాయని తెలిపారు. లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రతిరోజూ వార్డులో కనీసం రూ. 3 లక్షల వసూళ్లు సాధించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఎంహెచ్‌ఓ డా. రాజారెడ్డి, ఆర్ఐ అనిల్ కుమార్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట పరిశీలన

**– విజ్ఞాన కేంద్రం బృందం సమీక్ష.. నివేదిక త్వరలో**
**– రైతు ఫిర్యాదుకు స్పందించిన వ్యవసాయ అధికారులు**

**వేద న్యూస్, నల్లబెల్లి:**



నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామ శివారులో మొక్కజొన్న పంట ఎదుగుదల లేకపోవడంపై రైతు ఇచ్చిన ఫిర్యాదుకు వ్యవసాయ శాఖ అధికారులు స్పందించారు. జిల్లా వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర విజ్ఞాన కేంద్రం బృందం సోమవారం స్థలాన్ని సందర్శించింది. సమన్వయకర్త విజయ్ భాస్కర్‌తో పాటు శాస్త్రవేత్తలు ఓం ప్రకాష్, ప్రశాంత్ పంటను పరిశీలించి రైతు నుంచి విత్తన వివరాలు, సాగు విధానాలపై సమాచారం సేకరించారు. పూర్తి నివేదిక త్వరలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రజిత బన్న, సాంకేతిక అధికారి చిలువేరు దయాకర్, ఏఈఓలు శివకుమార్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో ఉద్యమకారులను విస్మరించిన ప్రభుత్వం

**– ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు భూమ సదానందం**



**వేద న్యూస్, తిమ్మాపూర్:**

రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు భూమ సదానందం విమర్శించారు. ఉద్యమ కాలంలో అరెస్టులు, లాఠీచార్జీలు, జైలు జీవితం వంటి అనేక కష్టాలు ఎదుర్కొన్న ఉద్యమకారుల సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని, ఉద్యమకారులకు 250 గజాల భూమి, గుర్తింపు కార్డులు, పెన్షన్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. ఉద్యమకారులు లేకుండా తెలంగాణ సాధ్యం కాలేదని, కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొంతమందికే లాభాలు చేకూరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అనేక మంది ఉద్యమకారులు కేసులతో ఇబ్బందులు పడుతూ ఆర్థికంగా దెబ్బతిన్నారని తెలిపారు. ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, భూమి, పెన్షన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కుల పేరుతో దూషించిన వారిపై కేసు నమోదు

**– లింగంపేటలో ఆలయ చైర్మన్‌పై అవమానకర వ్యాఖ్యలు**



**వేద న్యూస్, చందుర్తి:**

చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో కులం పేరుతో దూషించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన తర్రె చంద్రశేఖర్ స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్‌గా కొనసాగుతున్నాడు. సీతారాముల కళ్యాణం సందర్భంగా గుడి వద్ద చందాలు, విరాళాలు ప్రకటిస్తున్న సమయంలో గ్రామ సర్పంచ్ కొక్కుల నరేష్, సుంకే వేణు, ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్య కలిసి వచ్చి కులం పేరుతో అవమానకరంగా దూషించినట్లు బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా డీఎస్పీ గ్రామానికి చేరుకుని సాక్షులను విచారించారు. గ్రామంలో జరుగుతున్న సీతారాముల కళ్యాణం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా పండగ జరుపుకోవాలని పోలీస్ అధికారులు ప్రజలకు సూచించారు.

## భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**– అమరచింతలో సీపీఎం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**

**వేద న్యూస్, అమరచింత:**



అమరచింత మండలం పామి రెడ్డిపల్లి గ్రామంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు వెంకటేష్, రాఘవేంద్ర మాట్లాడుతూ భగత్ సింగ్ తక్కువ వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. "ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదంతో దేశ యువతలో పోరాట స్ఫూర్తిని నింపిన మహానుభావుడని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక, ఆర్థిక అసమానతలు పెరుగుతున్న నేపథ్యంలో భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా హక్కుల కోసం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శంకర్, మహేష్, మోహన్, అశోక్, నాగరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాలెంలో మెగా వైద్య శిబిరం

**– ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలి: డా. ప్రియాంక**

**వేద న్యూస్, నాగర్‌కర్నూల్:**



నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మం డలం పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 25న మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. ప్రభుత్వం చేపడు తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిపుణులైన వైద్యులు గ్రామాలకు వచ్చి సేవలు అందిస్తున్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో స్త్రీ వైద్యులు, చిన్నపిల్లల నిపుణులు, ఎముకలుకీళ్ల నిపుణులు, దంత వైద్యులు, కంటి వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు పాల్గొని ఉచితంగా సేవలు అందించనున్నారు.

# న్యాయం చేయాలని అంబేద్కర్ ప్రజాభవన్‌లో ఫిర్యాదు

**– భూమి కబ్జా, బెదిరింపులపై మహిళ ఆవేదన**

**– ప్రాణహాని ఉందని.. రక్షణ కల్పించాలని వినతి**



**వేద న్యూస్, జడ్చర్ల:**

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం శిఖర్‌గానిపల్లి గ్రామానికి చెందిన మండ్ల వెంకటమ్మ తనకు న్యాయం చేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని అంబేద్కర్ ప్రజాభవన్‌లో డీజీపీ కార్యాలయానికి సోమవారం ఫిర్యాదు చేశారు. తమకు వంశపారంపర్యంగా వచ్చిన భూములు (సర్వే నంబర్లు 909, 908)ను కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ తనను వేధిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇటీవల తమ పొలంలోకి చొరబడి దాడి చేసి, వాటర్ పైప్‌లైన్‌ను ధ్వంసం చేశారని తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని, వెంటనే రక్షణ కల్పించి న్యాయం చేయాలని మండ్ల వెంకటమ్మ ప్రభుత్వాన్ని కోరారు.

## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**– రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేరలేదు**

**– బడ్జెట్‌పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి విమర్శలు**

**వేద న్యూస్, జడ్చర్ల:**



తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపె ట్టిన రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేదని మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి విమర్శిం చారు. జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, ఎన్నికల హామీలు అమలు చేస్తారని ఆశించినప్పటికీ, బడ్జెట్‌లో అవి ప్రతిబింబించలేదని అన్నారు. రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్ర అప్పులపై ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నదని, గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత ప్రభుత్వం అప్పులు పెంచినా అభివృద్ధి కనిపించడం లేదని విమర్శించారు. రైతుబంధు, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు ఈ విషయంపై ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధికి సన్మానం



**వేద న్యూస్, వనపర్తి:**

దళిత ఉద్యమ నాయకుడు కొల్ల వెంకటేష్‌ను వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమించడాన్ని పురస్కరిం చుకుని వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. పాలిటెక్నిక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా కప్పి అభినం దనలు తెలిపారు. ఎమ్మార్పీఎస్‌లో దాదాపు 20 సంవత్సరాలుగా పనిచేసిన ఆయన, దండోరా ఉద్యమంతో పాటు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ, గంధము నాగరాజు, తగవుల వెంకటస్వామి, రాజారాం ప్రకాష్, దేవన్న నాయుడు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**– మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్**

**– కన్నాపూర్‌లో సీసీ రోడ్ల పనులు ప్రారంభం**

**వేద న్యూస్, శంకరపట్నం:**



శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో టీపీసీసీ సభ్యులు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సీసీ రోడ్ల నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్, ఎమ్మెల్యే నిధులతో సుమారు రూ.10 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడడంతో పాటు మౌలిక వసతులు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, సర్పంచ్ నూనె రామ శ్రీనివాస్, ఉప సర్పంచ్ అశోక్, మాజీ సర్పంచ్ తాటికొండ సదానందం, నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుల వర్ధంతి

**వేద న్యూస్, దేవరకద్ర:**



దేవరకద్రలో ఎస్సీ కమిటీ హాల్ వద్ద భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి విప్లవ వీరులు స్వాతంత్ర్యం, సమానత్వ సమాజం కోసం తమ ప్రాణాలు అర్పించారని తెలిపారు. వారి ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో కుల, మత, ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని, యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు లేకపోవడం ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు. విద్య, ఉపాధి, ప్రజాస్వామిక హక్కుల సాధన కోసం యువత సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రామచందర్, సాంబశివుడు, కొండారెడ్డి, బాలు, రమణ, బాలరాజు, కౌన్సిలర్ అంబేద్కర్ సదానందం, జగన్, కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు కూలి పెంచాలి

**–యాజమాన్యానికి ఐఎన్‌టీయూసీ వినతి**



**వేద న్యూస్, చిన్నచింతకుంట:**

బీడీ కార్మికుల కూలి రేట్ల పెంపుపై ఐఎన్‌టీయూసీ నాయకులు బీడీ యజమాని స్వర్ణ సుధాకర్ రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు. గత వేతన ఒప్పందం మార్చి నెలతో ముగియనున్న నేపథ్యంలో కొత్త ఒప్పందం కుదుర్చాలని కోరారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంగెపాగు దాసు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని, వెయ్యి బీడీలకు రూ.400 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆకు జరిమానా విధానాన్ని రద్దు చేయాలని, ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను పరిష్కరించాలని, ప్రతి మండల కేంద్రంలో బీడీ కార్మికులకు వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బోరింగ్ శ్రీనివాసులు, మండల నాయకులు పెద్ద బాలరాజు, జానిప్ట్, సవరన్న, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విప్ యెన్నం

**వేద న్యూస్, మహబూబ్‌నగర్:**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విప్‌గా ఎంపికైన అనంతరం తొలిసారిగా స్పీకర్‌ను కలిసిన ఆయన శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వం తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ కార్యకలాపాలు సజావుగా జరిగేలా కృషి చేస్తానని, స్పీకర్ మార్గదర్శకత్వంలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను సభలో బలంగా ప్రతిపాదిస్తూ ప్రజల గొంతుకగా నిలబడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ విప్‌గా నియమితులైన యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## టీజీ సెట్‌లో మెరిసిన ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు

**– సన్మానించిన ప్రిన్సిపాల్, సిబ్బంది**

**వేద న్యూస్, నాగర్‌కర్నూల్:**



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన ముగ్గురు అధ్యాపకులు టీజీ సెట్‌లో అర్హత సాధించి నట్లు ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు. లైఫ్ సైన్స్ విభాగానికి చెందిన బాదం నరేష్, ఇంగ్లీష్ విభాగానికి చెందిన ఎత్తం రమ్య రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన రామకృష్ణ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. ఒకేసారి ముగ్గురు అధ్యాపకులు అర్హత సాధించడంతో కళాశాలలో ఆనందోత్సాహ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి, వారి కృషిని అభినందించారు. అనంతరం అధ్యాపకులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మహమ్మద్ ఇర్ఫాన్, అధ్యాపకులు అంజయ్య, వనిత, కోదండరాములు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073